చర్చిలకు కేక్‌లు వితరణ



కేక్ అందజేస్తున్న పూర్ణచంద్రారెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు , కేపీఆర్ హోమం అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి బుధవారం క్రిస్మస్ సందర్భంగా అన్ని గ్రామాల్లోని 130 చర్చిలకు రూ.1.50 లక్షల కేక్‌లను వితరణ చేశారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రారెడ్డి వితరణను చర్చి ఫాదర్లు, పలువురు సంఘస్తులు అభినందించారు.

స్వీట్లు పంపిణీ



స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

తల్లాడ: మండలంలో బుధవారం కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా స్వీట్లు పంపిణీ చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు స్వీట్లు, కేక్‌లను గ్రామాల్లోని చర్చి పాస్టర్లకు అందజేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

వృద్ధులకు దుస్తులు..



చీరలు అందజేస్తున్న కృష్ణయ్య దంపతులు

వైరా: క్రిస్మస్ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడులో ప్రవాస భారతీయులు దురిశాల నిర్మలదేవి జ్ఞాపకార్థం భర్త దురిశాల దేశాయ్, కుమారుడు వెంకట్రావు, మనవరాలు అఖిల సహకారంతో గ్రామానికి చెందిన వృద్ధులు, దివ్యాంగులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. బొడ్డు కృష్ణయ్య త్రివేణి దంపతులు ఈ దుస్తులను పాస్టర్ చేతుల మీదుగా వృద్ధులకు అందజేశారు.

చీరలు..



చిన్నగోపతిలో..

కొణిజర్ల: మండలంలోని చిన్నగోపతిలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని భీమ్‌రావ్ పే బ్యాక్ టు సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో బుధవారం నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు పేరం మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పాగా యోన, ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కన్వీనర్ పగడాల మధులు చీరలు అందజేశారు. సొసైటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తార వెలిసెను..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రీస్తు పుట్టిన రోజు తార వెలిసెనని, యేసు బోధనలు ఆచరణీయమని పలువురు అన్నారు. క్రిస్మస్ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలను విద్యుద్దీపాలు, స్టార్లతో అలంకరించారు. ఈ మేరకు మంగళవారం అర్ధరాత్రి నుంచి చర్చిల్లో ప్రార్థనలు ప్రారంభించారు. పాస్టర్లు, ఫాదర్లు బైబిల్ సారాంశాన్ని విశదీకరించారు. కేకులు కట్ చేసి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల చర్చిల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు వేడుకల్లో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: బైబిల్‌మిషన్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్, క్రైస్తవులు



వైరా: మున్సిపల్‌చైర్మన్ జైపాల్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే రాందాస్



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి సీఎస్ఐ చర్చిలో ఎమ్మెల్యే రాగమయికి సన్మానం



కల్లూరు: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



బోనకల్: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కల్లూరురూరల్: స్వీట్లు పంపిణీ..



ముదిగొండ: అయ్యగారిపల్లి చర్చిలో..



కారేపల్లిలో..



కొణిజర్ల: పీపీఎం చర్చి సంఘస్తుల ర్యాలీ..



చింతకానిలో..



ఎర్రుపాలెంలో..



వైరారూరల్: విప్పలమడకలో



పశువులపాక అలంకరణ..



తల్లాడ: నూతనకల్ చర్చిలో..



ఏన్కూరులో..

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కారేపల్లి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జై కిసాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారు అప్పారావు అన్నారు. మండలంలోని మాధారంలో ఐకేపీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు అమ్మిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ కూడా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా శారద, చంద్రకళ, కుర్ర నర్మదా, వెంకటమ్మ, భారతి, లక్ష్మీ, ఝాన్సీ, దూలమ్మ, సుజాత, సుధా, శ్రీను పాల్గొన్నారు.

రేపు పట్టుబడిన బైకుల వేలం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన మూడు బైకులకు శుక్రవారం సత్తుపల్లి ఎక్సైజ్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహించటం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉదయం 10 గంటలకు వేలంపాటలో పాల్గొనాలని, దీనికి గాను వెహికల్‌కు సంబంధించిన అప్‌సెట్ ప్రైజ్‌లో 50 శాతం సొమ్మును డిపాజిట్‌గా చెల్లించాలని పేర్కొన్నారు. వేలంలో దక్కించుకున్నవో ఆదేరోజు జీఎస్టీ 18శాతం తో పాటు మిగతా మొత్తం సొమ్ము చెల్లించాలన్నారు. ఒకవేళ మొత్తం సొమ్మును చెల్లించని ఋెడల డిపాజిట్ సొమ్ము ప్రభుత్వం వారిచే జప్తు చేయబడుతుందని తెలిపారు.

క్రీడాకారిణికి సత్కారం



ప్రణీతను అభినందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి చెందిన కొమ్ము ప్రణీత ఇటీవల లక్నోలో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్‌లో 400 మీటర్ల పరుగుపందెంలో 2వ స్థానం, 600 మీటర్లలో 2వ స్థానంలో నిలిచి రెండు వెండి పతకాలు, అదేవిధంగా 200 మీటర్ల పరుగు పందెంలో 3వ స్థానంలో నిలిచి కాంస్య పథకం సాధించింది. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రణీతను బుధవారం అభినందించి, సత్కరించారు.

నిర్మాణాలు పూర్తి చేయండి

● ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా: మున్సిపాలిటీ పరిధిలోని అసంపూర్తి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన వైరాలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. సాధ్యమైనంత వరకు నిర్మాణం పూర్తి చేసి స్థానిక వ్యాపారులకు అందజేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనే నిర్మిస్తున్న గిరిజన భవన్‌ను పరిశీలించారు. కాంట్రాక్టర్ మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నాయకులు కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, పణితి శ్రీను, బొర్ల గంగారావు, కిరణ్ తదితరులున్నారు.



షాపింగ్ కాంప్లెక్స్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, నాయకులు

వర్షం జల్లులు.. వణికిస్తున్న చలి

తల్లాడ: రెండు రోజులుగా తుపాను ప్రభావంతో వర్షం జల్లులు, వీదురు గాలులతో చలి వణికిస్తోంది. మంగళ, బుధవారాల్లో వర్షం జల్లులు పడుతున్నాయి. వాతావరణం మబ్బులు పట్టి చల్లగా మారడంతో అసలే చలికాలం ఇంకాస్త చలి పెరిగింది. వర్షం జల్లులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయాయి.



మల్లవరం గోడౌన్ వద్ద ఆరబోసిన వడ్లపై కప్పిన పట్టాలు

కాంగ్రెస్‌లో చేరిక

మధిర: మధిర పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు స్థానిక డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులకు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం డివిజన్ అధ్యక్షులు వాల్మీకి పవన్, డివిజన్ ఇన్‌చార్జ్‌లు బోయపాటి వెంకటేశ్వరరావు, జేవీ రెడ్డి, ఎల్వీ రెడ్డి, జగన్నాథచారి, వినోద్ తదితరులు ఉన్నారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత వై అనిల్ కుమార్ నెప్రహా, కౌన్సిలర్ కోనా ధని కుమార్, సుధాకర్, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

నిధులు మంజూరుచేయాలి

చింతకాని: రోడ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు విన్నవించారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసి నర్సింహాపురం ఎస్సీ కాలనీ నుంచి చింతకాని దాసరి బంధం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చింతకాని నుంచి పాతర్లపాడు గ్రామం వరకు రెండు లైన్ల రహదారి నిర్మించాలన్నారు. సమస్యలపై స్పందించిన భట్టివిక్రమార్క అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మడుపల్లి భాస్కర్, షేక్ అబ్దుల్ మజీద్, నాయకులు యండపల్లి శ్రీనివాసరావు, మల్లెల వెంకటేశ్వర్లు, వడ్రాణపు రామయ్య, తూము భిక్షం, ప్రభాకర్, సైదులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో భట్టి

నూతన మార్కెటింగ్ విధానాన్ని రద్దుచేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

కల్లూరురూరల్: రైతులు పండించిన పంటలను దోచుకునేందుకే కేంద్ర ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం అమలులోకి తెచ్చిందని తెలంగాణ రైతు సంఘం ఆరోపించింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతుసంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని తాళ్లూరులో రైతులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ... ఈ విధానాన్ని దేశ రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, నూతన వ్యవసాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన దేశ చట్టాల జీఓలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో తన్నీరు కృష్ణార్జున్‌రావు, మోదుగు వెంకయ్య, సీఐటీయూ నాయకులు కృష్ణ, ఐద్వా నాయకురాలు రేసు పద్మ, నాయకులు చందర్‌రావు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతులు దహనం

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం మనుస్మృతి ప్రతులను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ నాయకులు ఎం.గిరి మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడా లేని కుల అసమానతల వ్యవస్థ కేవలం భారతదేశంలోనే ఉందని దాని పుట్టుకకు కారణం మనుస్మృతి అన్నారు. పార్లమెంట్‌లో అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసుపోగు కృష్ణ, వీరబాబు, కిరణ్, మంద సతీష్, ఇరుగు ధర్మరాజు, పాపాగంటి రఘు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కాల్వకు మరమ్మతులు చేపట్టాలి



కాల్వను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

బోనకల్: బోనకల్‌లోని నారాయణపురం మైనర్ కాల్వకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. బుధవారం నారాయణపుర మైనర్ కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని బీబీసీ మైనర్ కాల్వలో చెత్తా చెదారం, పిచ్చిమొక్కలతో నిండి సాగర్ జలాలు కాలువ పొంగి ఎస్టీ తండాపై పడుతున్నాయని తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. పొలాలకు వెళ్లాల్సిన నీరు వృథాగా పోతున్నాయని ఇరిగేషన్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆకెన పవన్, గిరి తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

సత్తుపల్లి: వాజ్‌పేయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బుధవారం సత్తుపల్లిలోని నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, నాయకులు కలిసి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు, ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, మండల, పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు, నాగస్వామి, ఎస్‌కె.రహీంతుల్లా, శివ, వసంతరావు, కార్తీక్, అశోక్, భాస్కర్, పమ్మి నర్సింహారావు, సుభాని, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

వైరా: వాజ్‌పేయి జయంతి సందర్భంగా వైరాలో బీజేపీ నాయకులు వైరా బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. వైరా అసెంబ్లీ కన్వీనర్ యస్ కోటేశ్వరరావు, నాయకులు ఎల్.నాగార్జున, కార్తీక్, ప్రవీణ్, వెంకటకృష్ణ, కల్యాణ్, వెంకటేష్ యాదవ్, కృష్ణారావు, అశోక్, అనిల్, పాల్గొన్నారు.

చింతకాని: మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొండా గోపి, నాయకులు కొరిపల్లి శ్రీను, అనగాని రామారావు, ఇమ్మడి సత్యనారాయణ, షేక్ సిద్దేమియా, నాగాచారి, చింతల తాతారావు, సత్తెనపల్లి గోపి, చింతల కృష్ణ, పగడాల విఘ్నేష్, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



వైరా: వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

తల్లాడ: బీజేపీ మండల శాఖా ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు, తేజావత్ బాలాజీ నాయక్, మండల కార్యదర్శి గాదె కృష్ణారావు, తమ్మిశెట్టి కృష్ణ, సంగీతం సాయిచందు, రాయల రమేష్, పెరికె కిరణ్, ఎల్లంకి సుధాకర్, నరేష్, వేమారెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రామారావు, నరేంద్ర, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

బోనకల్: మండల కేంద్రంలోని వాజ్‌పేయ్ శత జయంతి వేడుకల్లో భాగంగా బీజేపీ నాయకులు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ హిందూ జాతీయవాదాన్ని తెరపైకి తెచ్చిన రాజనీతిజ్ఞుడు వాజ్‌పేయ్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు వీరపునేని అప్పారావు, వెంకటేశ్వర్లు, పరుశురాం, బాలు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో..

పెనుబల్లి: వాజ్‌పేయ్ జయంతి వేడుకలు బీజేపీ మండల అధ్యక్షులు బొర్ర నరసింహరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



చింతకానిలో..



తల్లాడలో..



బోనకల్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె



రామకృష్ణమాచార్య స్వామిని సత్కరిస్తున్న శ్రీత్రిదండి చిన్నజీయర్‌స్వామి

సత్తుపల్లిరూరల్: ధనుర్మాసం సందర్భంగా మంగళగిరిలో శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి నిర్వహిస్తున్న శ్రీ గోదాదేవి అమ్మవారి వ్రతానికి బుధవారం సత్తుపల్లి, రేజర్ల వికాసతరంగిణి భక్త బృందం సారెతో వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకర్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామిని చిన్నజీయర్‌స్వామి సత్కరించారు. అమరవాది కృష్ణ చైతన్య, సాయికిరణ్ కిషోర్, లీలాకృష్ణ, కృష్ణస్వామి, రామారావు, శారద, సత్యావతి, రత్నకుమారి, కోటేశ్వరి, లక్ష్మి, సంధ్యారాణి, సీత ఉన్నారు.

క్లుప్తంగా

నేత్రదానం



బోనకల్: మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కలవల వెంకటేశ్వర్లు బుధవారం మృతిచెందగా కుటుంబ సభ్యులు ఖమ్మం నేత్రాలయానికి సమాచారం అందించగా వైద్యులు మృతుని కళ్లకు పరీక్షలు నిర్వహించి తీసి భద్రపరిచారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ మాట్లాడుతూ.. అవయవదానం చేయడం వలన మరొకరి జీవితంలో వెలుగుల నింపవచ్చన్నారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులను అభినందించారు.

విలీనసభను విజయవంతం చేయండి

సత్తుపల్లిరూరల్: ఈ నెల 28న లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీ విలీనసభను విజయవంతం చేయాలని పార్టీ డివిజన్ నాయకులు ఎస్‌కె.ఉమర్ పిలుపునిచ్చారు. బుధవారం సత్తుపల్లిలో విలీనసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, మల్లన్న, రాఘవులు, లక్ష్మి, కృష్ణమ్మ పాల్గొన్నారు.